క్లుప్తంగా

సుబ్రమణ్యస్వామికి ప్రత్యేక పూజలు



ఉత్సవమూర్తులకు కల్యాణం నిర్వహించిన దృశ్యం

చిట్వేలి : మండల కేంద్రంలో వెలసిన శ్యామలాంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఆడికృత్తిక శుభ సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామికి పంచామృతాభిషేకంతోపాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంగళహారతి, మంత్రపుష్పం సమర్పించారు. పూజారి సురేంద్రశర్మ పూజాధి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

వైభవంగా సుబ్రమణ్య స్వామి కల్యాణం

పుల్లంపేట : మండలంలోని రెడ్డిపల్లి చెరువుకట్టపై ఉన్న సుబ్రమణ్యస్వామి ఆలయంలో బుధవారం ఆడికృత్తిక సందర్భంగా స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితులు నందయ్య శర్మ, పూజారి శివ శర్మల ఆధ్వర్యంలో కల్యాణ క్రతువు జరిగింది. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి ఏడాది రాజంపేటకు చెందిన పబ్బిశెట్టి సుబ్బరాయుడు దంపతులు స్వామివారి కల్యాణాన్ని చేయిస్తున్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జి.నరసింహారెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంఈఓ శంకరయ్య

సిద్దవటం : వెంకటాయపల్లెలోని ఎంపీపీ పాఠశాలను బుధవారం ఎంఈఓ శంకరయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు 20 రోజులు మెడికల్ లీవ్ తీసుకోవడంపై ఎంఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృత్తం అయితే కఠిన చర్యలు ఉంటాయని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస చౌదరికి ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని జగనన్న గోరుముద్దను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

వీరబల్లె (రాయచోటి టౌన్) : గర్భిణులు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడు తమ పిల్లలకు శ్రేష్టమైన పాలు ఇవ్వగలరని వీరబల్లె ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు వైఎస్సార్ పోషణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, తల్లులకు వైఎస్సార్ పోషణ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి, గాలివీటి విజయసాగర్ రెడ్డి, జెడ్పీటీసీ శివరాం, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, పెద్దివీడు సర్పంచ్ నాగిరెడ్డి, పెద్దివీడు సింగల్ విండో ప్రసిడెంట్ అమర్నాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను సన్మానించిన దృశ్యం

సంబేపల్లె : అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటి జూనియర్ కాలాశాల మైదానంలో ఇటీవల జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సంబేపల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక ఉపాధ్యాయురాలు సూజాత తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించారు. జిల్లా స్థాయిలో జరిగిన సీనియర్ పరుగు పందెంలో ప్రథమ స్థానంలో గణేష్, జూనియర్‌లలో ద్వితీయ స్థాయి రాజ్‌కుమార్, సీనియర్ త్రోబాల్‌లో గణేష్ రాణించినట్లు తెలియజేశారు.

నేటితో నామినేషన్‌లకు తెర



నామినేషన్‌లు స్వీకరిస్తున్న ఎంపీడీఓ విజయారావు

ఓబులవారిపల్లె : మండలంలోని రాళ్లచెరువుపల్లె, బీపీరాచపల్లె, బోటుమీదపల్లె గ్రామాలలో వార్డు మెంబర్ల నామిషన్‌ల నేటి(గురువారం)తో ముగుస్తుందని ఎంపీడీఓ విజయారావు పేర్కొన్నారు. బుధవారం ఆయా వార్డు మెంబర్ల నామినేషన్లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ముగ్గురు వార్డు మెంబర్లకు నామినేషన్‌లను దాఖలు చేశారన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి రమణయ్య, పంచాయతీ కార్యదర్శి భారతి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు వందనం

- ఘనంగా నా భూమి – నాదేశం కార్యక్రమం
- వీరులు, నేల తల్లికి వందనం చేసిన అధికారులు, నాయకులు



రాజంపేట రూరల్ : నా భూమి - నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన దృశ్యం



సంబేపల్లె : దేవపట్ల పీహెచ్‌సీ వద్ద మొక్కను నాటుతున్న ఎంపీపీ నాగశ్రీలక్ష్మి



ఓబులవారిపల్లె : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు

రాజంపేట : నందలూరు మండలంలోని పాటూరు గ్రామపంచాయతీ పరిధిలో ఘనంగా నా భూమి – నా దేశం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. 75 సంవత్సరాల భారతవనిలోని అమరవీరులు, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం అంటూ శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మాతృభూమి స్వాతంత్ర్య పరిరక్షణకు కోసం ప్రాణత్యాగం చేసిన వీరులందరికి వందనమన్నారు. స్వచ్ఛమైన గాలి, నీరు సారవంతమైన నేలను భావి తరాలకు అందిద్దామన్నారు. పుడమితల్లిని కాపాడుకోవాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సౌభాగ్య, పాటూరు మోహన్‌రెడ్డి, పొత్తపి చంద్ర, ఓర్సు శ్రీను పాల్గొన్నారు.

ఏఐటీఎస్‌లో..

ఏఐటీఎస్‌లో మేరీ మిట్టి.. మేరీ దేశ్ కార్యక్రమాన్ని ఎస్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను, దేశ సంరక్షణ సైనికులను గుర్తుచేసుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రతి భారతీయుడు సంస్కృతి, సంప్రదాయలను పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ఓబులపతి, డాక్టర్ శ్రీనివాసులు, మహ్మద్‌రఫీ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మనుగడ

రాజంపేట టౌన్ : పర్యావరణ పరిరక్షణతోనే భావితరాల మనుగడ సాధ్యం కాగలదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎల్.రాజమోహన్‌రెడ్డి, కె.వెంకటనరసయ్య తెలిపారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈనెల 9వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నా భూమి – నా దేశం, నేలతల్లికి వందనం, వీరులకు వందనం అనే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగా బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ దత్తత తీసుకున్న ఎన్‌టీఆర్ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోకుంటే భవిష్యత్తులో జీవరాసులన్నీ మనుగడ సాగించడం కష్టతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ కాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మల్లు నరసారెడ్డి, ఉపాధ్యాయులు రాజేష్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

ఓబులవారిపల్లె : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలని ప్రత్యేక అధికారి నాగభూషణం పేర్కొన్నారు. బుధవారం ఎల్లాయపల్లి, రాళ్లచెరువుపల్లి ఉమ్మడి సచివాలయ ప్రాంగణంలో నా భూమి – నాదేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అమరవీరులకు వందనం సమర్పించి ఐదు ప్రణాళికలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయారావు మాట్లాడుతూ నా భూమి – నాదేశం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మొక్కలు నాటుతామన్నారు. కొర్లకుంట గ్రామ పంచాయతీలో ఎంపీటీసీ వత్తలూరు రోహిణీకుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ ముక్కా రూపేష్ కుమార్ రెడ్డిలు నా భూమి – నాదేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జరుగు నారాయణ రెడ్డి, సర్పంచ్ పోలి పాపిరెడ్డి, అధికారులు, ఉపాధిహామీ ఇన్‌చార్జ్ ఏపీఓ వెంకటేష్, వీఆర్ఓ మనోహర్ పాల్గొన్నారు.

పోలీ గ్రామంలో

రాజంపేట రూరల్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన నాభూమి..నాదేశం(మేరీ మట్టి..మేరా దేశ్)కార్యక్రమాన్ని పోలీ పంచాయతీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాధి హామీ పీడీ ప్రతాప్ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పోలి మురళీరెడ్డితో కలిసి ముందుగా శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా 75 మొక్కలను నాటారు. ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ పరిధిలోని వీరజవానులను ఘనంగా సన్మానించారు. వేడుకలలో ఎంపీడీఓ ఫణిరాజకుమారి, పంచాయతీ సెక్రటరీ కె.శ్రీధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పోలీ శివరామిరెడ్డి, పోలీ వేణుగోపాల్‌రెడ్డి, పి.విశ్వనాథరెడ్డి, రంగాల గురుమూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నా మట్టి – నా దేశం కార్యక్రమాన్ని ఎంపీపీ నాగశ్రీలక్ష్మి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవపట్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, రెడ్డివారిపల్లె గ్రామాలలో మొక్కలను నాటారు. నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం సమర్పించారు. మొక్కలను పెంచడం వలన కాలుష్యం తగ్గి వర్షాలు సకాలంలో కురుస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకుడు, రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ మహేశ్వరీబాయ్, ఎంపిడిఓ నరసింహులు, ఉపాధి సిబ్బంది, యువరాజునాయుడు పాల్గొన్నారు.

చిట్వేలిలో..

చిట్వేలి : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి – నా దేశం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీఓ శివరామిరెడ్డి, ఉపాధిహామీ ఏపీఓ చంద్రకళ సూచించారు. ఈ మేరకు బుధవారం చిట్వేలి మండలం నక్కలపల్లిలో సర్పంచ్ రామసుబ్బమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించి 72 మొక్కలను నాటారు. అలాగే మండల పరిధిలోని మార్గోపల్లె, తిమ్మయ్యగారిపల్లె, కంపసముద్రం, కెవిఆర్‌ఆర్ పురం, మహారాజపురం గ్రామాలలో నాభూమి – నాదేశం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



రాజంపేట టౌన్ : మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ అధికారులు



రాజంపేట : సైనికుడిని సన్మానిస్తున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవండి



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతోందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని మైసూరువారిపల్లె సచివాలయం పరిధిలోని శాంతినగర్, రాజీవ్‌నగర్ లలో బుధవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలసి గ్రామంలో ఇంటింటికి వెళ్లారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చినా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి, వివిధ సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు గత నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం రూ.1200 కోట్ల మేర ఖర్చు చేసిందన్నారు. ఇటువంటి సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. పుంగనూరులో పోలీసులపై జరిగిన దాడికి చంద్రబాబు రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణమన్నారు. రాష్ట్రంలో విధ్వంసాలు, దౌర్జన్యాలు చేస్తున్న చంద్రబాబును, టీడీపీని రానున్న ఎన్నికల్లో ప్రజలు బాయ్‌కాట్ చేయాలని కోరారు. ప్రజలు ఇళ్లు నిర్మించుకుంటుంటే చూస్తూ ఓర్వలేని స్థితి చంద్రబాబు నాయుడు ఉండటం దౌర్భాగ్యమని ఆరోపించారు. ఇలాంటి ప్రతిపక్షం దేశంలో ఎక్కడ లేదన్నారు. చంద్రబాబు, లోకేష్ లాంటి వ్యక్తులు రాజకీయాలకు అనర్హులని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, నాగేంద్ర, సుధాకర్‌రాజు, జెడ్పీటీసీ రత్నమ్మ, తోట శివసాయి, ఎంపీటీసీ పార్థసారధి, కిరణ్‌రూపేష్, రవి, సిహెచ్.రమేష్, సుధా, తహసీల్దారు రామ్మోహన్, ఎంపీడీఓ జాషువా, మౌలా, రమణారెడ్డి, రాజారెడ్డి, క్రిష్టారెడ్డి, హరిక్రిష్టారెడ్డి, సుబ్రమణ్యం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

రాజంపేట : నారమరాజుపల్లెలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవతరగతి ప్రవేశ దరఖాస్తులకు గడువును ఆగస్టు 17 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ గీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2024- 25 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి 2023-2024లో ఉమ్మడి జిల్లాలో విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను నమోదు చేయాలన్నారు. వివరాలను నవోదయ విద్యాలయ వెబ్‌సైట్‌లను పరిశీలించాలని సూచించారు.

ఆహార పొట్లాల పంపిణీ

చిట్వేలి : మండల కేంద్రంలోని పేదలకు ఎంఈఓ కార్యాలయం వద్ద మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అనాథలకు, యాచకులకు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. నక్కలపల్లి వాసి మద్దెన చంద్రమోహన్ మూడవ కుమార్తె హస్రిత పుట్టిన రోజును పురస్కరించుకొని బుధవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సి.సురేంద్రరెడ్డి, అధ్యక్షుడు సాయిరాం, కార్యదర్శి మునిరావు, ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, పాత్రికేయులు ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్‌యూబీని అభివృద్ధి చేయండి



రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడుతున్న రైల్వే అధికారులు

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని 14 గ్రామాల ప్రజలు ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తున్న పాత రైల్వే అండర్ బ్రిడ్జిని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు రైల్వే అధికారులను కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పున్నాటివారిపల్లి గ్రామ సమీపంలో నూతన రైల్వే అండర్ బ్రిడ్జి పనులను రైల్వే గుంతకల్ డీఈఎన్ అభిరామ్, డీఈఎన్ కో–ఆర్డినేటర్ అక్కిరెడ్డిలు రైల్వేసిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఎన్ అభిరామ్ మాట్లాడుతూ పున్నాటివారిపల్లి రైల్వేగేటుకు ప్రత్యామ్నాయంగా రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరైందని, దాదాపు రూ. 5 కోట్లతో రెండు అండర్ బ్రిడ్జిలు పున్నాటివారిపల్లె సమీపంలో ఏర్పాటు చేసేందుకు పరిశీలనకు వచ్చామన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌యూసీసీ మెంబర్ భరత్‌కుమార్ రెడ్డి, గ్రామ ప్రజలు అధికారులతో మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి నుంచి మండల కేంద్రంలో రైల్వేగేటు ఉందని, దానికి ప్రత్యామ్నాయం చూపకుండా ప్లాట్‌ఫాం విస్తరణలో తొలగించారని, అప్పటి నుంచి 14 గ్రామాల ప్రజలు పక్కనే అధ్వానంగా ఉన్న అండర్ బ్రిడ్జిలో రాకపోకలు సాగిస్తున్నారని, చాలా మంది ప్రజలు ప్రమాదాలకు గురయ్యారని, పాత బ్రిడ్జినే అభివృద్ధి చేయాలని, దీంతో గ్రామాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. అనంతరం అధికారులు పాత రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఓబిలి ఈశ్వర్ రెడ్డి, పున్నాటి సుబ్రమణ్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో నవోదయ విద్యార్థుల సత్తా



క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ గీత

రాజంపేట : నవోదయ విద్యాలయ జాతీయ స్థాయి పోటీలలో రాజంపేట నారమరాజుపల్లెలోని నవోదయ విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం విజయోత్సవ సభలో విజేతలను ప్రిన్సిపల్ గీత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని కాసరగడ్‌లో బాస్కెట్‌బాల్, త్రిశూర్‌లో ఫుట్‌బాల్, కర్ణాటకలో హావేరిలో వాలీబాల్, ఏపీలోని చిత్తూరులో అథ్లెటిక్స్ పోటీలు జరిగాయన్నారు. కాసర్గడ్‌లో జరిగిన బాస్కెట్‌బాల్ పోటీలలో బాలిక విభాగంలో అండర్ – 17 జట్టు ప్రథమస్థానాన్ని, అండర్ – 14, అండర్ – 19 జట్లు ద్వితీయ స్థానాన్ని సాధించారన్నారు. దీంతో ఓవరాల్ చాంపియన్‌షిప్ దక్కిందన్నారు. దక్షిణ భారత స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులు శివాని, సూర్య దీక్షిత, సాయికీర్తన, భువనేశ్వరి, ప్రదీప్‌లు పంజాబ్ రాష్ట్రం పటియలాలో జరగబోయే జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. జాతీయస్థాయిలో రాణించి జిల్లా పేరు నిలబెట్టాలని ఆమె తెలియజేశారు. దక్షిణ భారతదేశ స్థాయి క్రీడల్లో విద్యార్థులు అద్భుతంగా రాణించేలా శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు యాస్మిన్, అన్నాదురైలను ప్రిన్సిపల్‌తో అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

నేడు అన్నమయ్య నీటి సరఫరా బంద్

రాజంపేట : అన్నమయ్య మంచి నీటి సరఫరాను గురువారం నిలిపివేస్తున్నట్లు కమిషనర్ జనార్దన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పార్కుల ఉన్న ఇన్‌లెట్ పైపులైన్ మరమ్మతుల కారణంగా పట్టణంలోని 32 ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేయాల్సి వస్తోందన్నారు. పట్టణవాసులు సహకరించాలని కోరారు. ముందుగానే ప్రజలు నీటి నిల్వ చేసుకోవాలన్నారు.

ఆదర్శ పాఠశాల తనిఖీ

పుల్లంపేట : పుల్లంపేట మండల ప్రత్యేక అధికారి టి.త్యాగరాజు బుధవారం మండలంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వలంటీర్ల ద్వారా చేపట్టిన సర్వేకి, పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మధ్య ఉన్న తేడాను గుర్తించి పాఠశాలలో చదవని విద్యార్థులను పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ లీలా శ్రీహరి, ఉపాధ్యాయులు చిన్న మునెమ్మ, లక్ష్మీదేవి, శివప్రసాద్ పాల్గొన్నారు.

18న దివ్యాంగులకు ప్రత్యేక క్యాంప్

పెనగలూరు : కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అలింకో వారి సహకారంతో పరికరాల గుర్తింపు శిబిరాన్ని రాజంపేటలో ఈ నెల 18న ఏర్పాటు చేయనున్నట్టు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. కేంద్రం ప్రభుత్వం నియోజకవర్గాలలో దివ్యాంగులకు సహాయ జీవన పరికరాలు పంపిణీకి ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. దివ్యాంగులకు చేతి కర్రలు, వాకర్లు, మూడుకాళ్ల చేతి కర్రలు, నాలుగు కాళ్ల చేతి కర్రలు, సంక కర్రలు, వీల్ చైర్లు, చెవి వెనుక ధరించే వినికిడి యంత్రాలు, బ్యాటరీ వీల్ చైర్లు, బ్యాటరీ ట్రై సైకిళ్లు, ట్రై సైకిళ్లు ఎంఎస్‌ఐ కిట్స్, అంధుల చేతి వాచీ, అంధుల చేతి కర్రలు, టచ్ ఫోన్, వాయిస్ ఫోన్, లెప్రసీ కిట్స్, కృత్రిమ అవయవములు, వివిధ రకాల ఉపకరణాలకు ఎంపిక చేస్తామన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారు వారి భౌతిక అవసరాలుబట్టి సహాయ ఉపకరణాలు వినియోగం తప్పనిసరియై ఉండాలన్నారు. అర్హతను బట్టి ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువగా కూడా మంజూరు చేయబడతాయని తెలిపారు. అలాగే ఈనెల 19వ తేదీన కోడూరు నియోజకవర్గంలోని కోడూరులోని చిట్వేలి రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో క్యాంపు ఉంటుందని తెలిపారు. అక్కడికి వచ్చే లబ్ధిదారులు సదరం సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, రెండో ఫోటోలతో హాజరుకావాలన్నారు. అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనతో ఉజ్వల భవిష్యత్తు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శివశంకర్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాలకు అనుగుణంగా ఇంటర్‌లో గ్రూప్‌ను ఎంపిక చేసుకోవాలన్నారు. క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తుకు సొంతమవుతుందన్నారు. చెడు వ్యసనాలకు దూరం ఉండాలని హితబోధ చేశారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, అధ్యాపకులు శ్రీకళ, సుజాతమ్మ, నాగయ్య, శ్రీనివాసులు, విజయకుమారి, విజయ, ఉపాధ్యాయులు మురళీనాయక్, భారతి, రాజేశ్వరి, అరుణకుమారి, పీడీ సోమశేఖర్ నాయక్, సుధీర్ కుమార్, ఉమామహేశ్వరి, చక్రరెడ్డి పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక నేడు

రాజంపేట టౌన్ : ఈనెల 12వ తేదీ నుంచి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరిగే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు గురువారం ఉదయం 9 గంటల నుంచి రాజంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు ఫెన్సింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఆకుల చంద్రకళావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు రాష్ట్రస్థాయి జూనియర్స్ విభాగంలో జరగనున్నాయన్నారు. అందువల్ల 2005–2010 మధ్య జన్మించి ఉమ్మడి వైఎస్సార్ జిల్లాకు చెందిన బాల, బాలికలు క్రీడాకారుల ఎంపికలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని రిజిస్ట్రేషన్ నెంబర్, ఆధార్‌కార్డు, జనన ధృవీకరణ పత్రం, వ్యక్తిగత ఫెన్సింగ్ ఎక్విప్‌మెంట్‌ను తమ వెంట తీసుకురావాలని తెలిపారు. వివరాలకు 9490863917 నెంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

నీటి కోసం నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న వెంకటాయపల్లె గ్రామ మహిళలు

సిద్దవటం : మండలంలోని వెంకటాయపల్లె గ్రామంలో సమస్యలు తిష్ట వేశాయి. గ్రామస్తులు తాగునీరు, వీధి దీపాల సమస్యలు కొన్ని వారాలుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కోసం పొలాల వద్దకు వెళ్లే పరిస్థితి నెలకొందని కొందరు మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. గ్రామంలో అలంకారంగా వీధి దీపాలు ఉన్నాయని అవి రాత్రి వేళల్లో వెలిగిన దాఖలాలు లేవని వాపోయారు. దీంతో గ్రామం అంధకారంలో ఉంటోందని రాత్రి వేళల్లో పిల్లలు, పెద్దలు బయటకు రావాలంటే భయపడుతున్నామన్నారు. గ్రామం చుట్టు పక్కల పొలాలు ఉండటంతో విష పురుగులు వస్తాయని భయభ్రాంతులకు గురవుతున్నామన్నారు. సమస్యలపై అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామానికి తాగునీరు, విద్యుత్ వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు

చిన్నమండెం : ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని ప్రధానోపాధ్యాయిని పద్మజ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం బదిలీపై వెళ్లిన ఆంగ్ల ఉపాధ్యాయులు అహమ్మద్ అలీ, గణిత ఉపాధ్యాయులు షబ్బీర్ అలీ, ఫిజిక్స్ ఉపాధ్యాయుడు ఫయాజున్నీసా, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయిని షకీరా బేగంలను పూలమాల, దుశ్శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠ్య పుస్తక రచయిత నర్సింహారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జాఫర్‌అలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి



సంబేపల్లె : జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన తారురోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాయచోటి : రాయచోటి బస్టాండ్ నిర్మాణ పనులను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రూ. 2.5 కోట్లతో చేపట్టిన బస్టాండ్ అదనపు నిర్మాణపు పనులను మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, ఆర్టీసీ ఆర్ఎం రాము, ఈఈ వెంకటరమణ, డీఎం ధనుంజయ, ఆర్టీసీ ఎలక్ట్రికల్ డీఈ మన్సూరు సాహెబ్‌లతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. డైట్ కళాశాల, బస్టాండ్‌కు మధ్యన దెబ్బతిన్న ప్రహరీ గోడను నిర్మించాలని సూచించారు. ముఖద్వారంలో ఇన్‌గేట్, అవుట్ గేట్‌ల వద్ద లైటింగ్ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఓపెన్ యూరినల్స్‌కు చర్యలు తీసుకోవాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. పనులు పూర్తయిన సీసీ రోడ్డు, టాయిలెట్ల నిర్మాణాలను ఎమ్మెల్యే పరిశీలించారు. పాతబస్టాండ్‌కు కూడా మరమ్మతులు చేపట్టి రంగులు వేయాలన్నారు. పరిశీలనలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, జెడ్పీటీసీలు వెంకటరెడ్డి, మాసన వెంకటరమణ, కె.చెన్నారెడ్డి, ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహ్మద్, హౌస్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సాదిక్ అలీ, జానం రవీంద్ర యాదవ్, రియాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. బుధవారం రాయచోటి మున్సిపాల్టీ పరిధిలోని ఎగువ అబ్బవరానికి చెందిన తండ్రి, కొడుకులు వీరబల్లి చంద్రశేఖర్ రెడ్డి, బాలాజీ రెడ్డిలను వారి ఇంటి వద్ద ఎమ్మెల్యే కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

గృహ నిర్మాణాలలో వేగం పెంచండి

గాలివీడు : మౌలిక వసతులను కల్పించి ఆదర్శ కాలనీలుగా జగనన్న కాలనీలను తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గాలివీడులోని గుర్రాల మిట్ట వద్ద ఉన్న జగనన్న కాలనీని ఆయన సందర్శించారు. గృహ నిర్మాణాల స్థితిగతులపై ఆరా తీశారు. గృహ నిర్మాణాలలో వేగం పెంచాలని లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులలో ఎటువంటి నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు సూచించారు. కాలనీ పరిసర ప్రాంతాలలో ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను పరిశీలించారు. విద్యాబోధనలపై ఆరా తీశారు. మెనూ ప్రకారం భోజన వసతులను కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, ఆవుల నాగభూషణ్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు వేదమూర్తిరెడ్డి, గుమ్మా అమరనాథ రెడ్డి, సర్పంచ్‌లు బాబా ఫక్రుద్దీన్, ఉమాపతిరెడ్డి, రామాంజులురెడ్డి, ఉమాప్రభాకర్, హనుమాన్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో అన్ని వసతులు కల్పిస్తున్నాం

సంబేపల్లె : పేదల సొంతింటి కలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. రాయచోటి పట్టణంలోని పేదలకు మండలంలోని నారాయణరెడ్డిపల్లె వద్ద నిర్మిస్తున్న జగనన్న కాలనీకి జాతీయ రహదారి నుంచి రూ.1.85 కోట్లతో 2.26 కిలోమీటర్ల మేర నిర్మించిన తారు రోడ్డును బుధవారం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబర్‌రెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి, సర్పంచ్ పూజల అలివేలమ్మ, ఎంపీటీసీ రాజకుమారి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, వసంత శ్రీనివాసులరెడ్డి, రఘు, మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్రనాయుడు, నాగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లె గ్రామం బుర్రకుంటరాజుపల్లెలోని వైఎస్సార్ సీపీ నాయకుడు మోపూరి కృష్ణారెడ్డి బుధవారం దశ దిన ఖర్మకాండ కార్యక్రమానికి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డిలు హాజరై కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.